గోల్కొండ పత్రిక

Estd. 1926 (02027) సహాధికారి: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి సంచిక 128 | హైదరాబాదు గురువారం 19-5-1966 | 4 పేజీలు 7 పైసలు

రాజ్యసభ సమావేశం నేటికి పొడిగింపు

న్యూఢిల్లీ, మే 18

నేడు జాయిదా పడవలసిన రాజ్యసభ బడ్జెట్ సమావేశము రేపు ఒక్కరోజుకు పొడిగింపబడినది. ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ బిల్లును ఆమోదింపచేయుటకయి ఈ సమావేశాన్ని రేపటికి పొడిగించవలసినదిగా పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథరావు కోరికను పురస్కరించుకొని చైర్మన్ డా॥ జాకీర్ హుస్సేన్ ఈ ప్రకటన చేశారు. ఈ బిల్లును ఆమోదించవలసియుటకే నేడు లోకసభ ప్రత్యేకంగా సమావేశమయింది.

తుది వేలం

సిటీ సివిల్ కోర్టు, పోలీస్ కమీషనర్ ఆఫీసుల ఎదుట, పేమెంట్ రోడ్, చార్మినార్ వద్ద గల 8 పాక్కామర్షియల్ బిల్డింగ్స్ 22-8-551-1, షేక్ సలాఉద్దీన్ కిరాయ రు. 185/- రిజిస్ట్రేషన్ సమయంలో పై అంతస్తు స్వాధీనం చేయబడినట్టి దానిలో డైనింగ్, టైలెట్, నల్లా వున్నవి. రు. 250 కిరాయి రావచ్చును. ప్రస్తుతం ఈ ఆస్తి లేట్ కమాలుద్దీన్ భార్య ఆతీఫ్ సిన్హా ఖాతూన్ వద్ద అమ్మకం నిమిత్తం పై వున్నదానిని 22.5.66 ఉ॥ 10-0 గం॥ తుదివేలం వేయబడును.

కమర్ అండ్ కంపెనీ, ఆక్షనీర్స్

హరిబౌలి, 28-2-54.

3 యూనివర్సిటీలకు కొత్త వైస్ఛాన్సలర్ల నియామకం

హింసా చర్యల వలన కలిగే విప్లవం స్థిరంగా ఉండదు

శ్రీ వినోబా అభిప్రాయం

హైదరాబాద్, మే 18

ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బిలియాజిల్లా సర్వోదయ కార్యకర్తల సమావేశంలో శ్రీ వినోబా మాట్లాడుతూ హింసా చర్యల వలన కలిగే విప్లవం స్థిరంగాఉండడం కల్లయని, ప్రతి హింస అనివార్యమని, హింసవల్ల ప్రతిహింసకు ప్రక్రియ సాగుతూఉంటుందని అందువలనప్రయోజనం శూన్యమని చెప్పారు.

హింసా పూరితమయిన విప్లవం ద్వారా ఒకవర్గం మరోవర్గాన్ని అణచివేసి పైకివస్తుంది. ఆ తరువాత కొంతకాలానికి అణగిపోయిన వర్గం తిరిగి పుంజుకొని పైవర్గాన్ని కూలద్రోసి తాను పైకివస్తుందని ఇదేదీకి అంతు లేకుండా ఉండదని వినోబా స్పష్టీకరించారు.

శ్రీ వినోబా భావే ఇంకా ఈ విధముగా ప్రసంగించారు:

"ఈ ప్రక్రియ ప్రపంచ చరిత్రలో పలుమార్లు జరపడుతుంది. దీనివలన నిజమయిన విప్లవం ఆగుగదు. కాని విప్లవము జరిగినట్లు అనిపిస్తుంది. అంతర్జాతీయ రంగాలకు పరిస్థితి తల్లకిందులయి పోతుంది. ఈ వాదు ప్రపంచమంతా విప్లవాన్ని కోరుతున్నది. విప్లవంలేక శక్తి ఆవిర్భవించి వస్తుంది. సమాజ వ్యవస్థలోనే మార్పు రావాలని ఆశిస్తున్నాం. సమాజ విప్లవం జరగాలనే ఆశాంత ప్రపంచమందంతట ఈవాదు కనబడుతూంది. అయితే ఈ విప్లవం శక్తి వలన సాధ్యపడుతున్నదే ప్రశ్న.

సమాజంలో విప్లవం రావాలంటే అందుకు మానవ హృదయముపైగల ప్రగాఢమయిన విశ్వాసమే మంచి సాధనం. నేనువిశ్వసిస్తాను గాని అనుమతించము. అనుమతాలు కొన్ని కటువుగాను, కొన్ని తీయగాను ఉంటాయి మనుష్యులహృదయం చాలా ప్రమాదకరమైనదని చాలా మంది కలిగిన అనుమతం. ఇందుకు విరుద్ధమైన అనుభవం కూడా ఒకటి ఉన్నది. రెండు రకాల అనుభవాలు లోకంలోకలగడమే సహజమే అందువలన అనుభవాలన్ని పురస్కరించుకొని తద్వారా విప్లవం తేవక్కువని నేను అనుకోను. విశ్వాసాన్ని అడుగా గైగొని విప్లవాన్ని సాధించవచ్చునే నా అభిప్రాయం.

మానవుని హృదయం మోహజాలంలో చిక్కుకొని వున్నప్పటికీ అతని హృదయంలో ప్రద్ధకూడా వున్నది. దానిని మనం విశ్వసించాలి. అట్టి విశ్వాసమే గనుక తేకపోతే అహింసా ప్రక్రియద్వారా విప్లవం సాధించలేము విశ్వాసమనునది ఒక మహాశక్తి. సూక్ష్మ మానవ శాస్త్రాన్ని పరిశీలించిన వారంతా యీశక్తిని అంగీకరించారు. మన శాస్త్రాచార్యులు బహు సూక్ష్మ నిరీక్షణ జరిపినమీదట మనుష్యుని యందు ధర్మార్థ కామమోక్షములు వెడు పాలుగు ప్రేరణాశక్తులు కలవని నిర్ణయించారు వారి యీ నిర్ణయం సరికాదని, శాసించకూడదు సామాన్యంగా మానవునికి కామ ప్రేరణ, అర్థ (ధనం) ప్రేరణకలుగుతుంది. వాటితో ధర్మ ప్రేరణకూడా అతనికి కలుగుతుంది. మృత్యువు సమీపించినప్పుడు నేను దర్మకార్యాలేమి చేయలేదను భావంకలిగిన అతడు బాధపడుతాడు. ఎంతచెప్పినా అట్టివాడికి తృప్తికలుగదు అందువల్ల ధర్మ ప్రేరణ కూడా చాలా గొప్పదే ఇంతేగాక మోక్ష ప్రేరణ కూడా మనుష్యునియందు వున్నది ఈ విధంగా పై పాలుగు రకాల ప్రేరణలు మానవునికి కలుగుతాయి.

కలవమూల గ్రామంలో జరిగిన దొమ్మిలో ఒక వ్యక్తి మృతి

హైదరాబాదు, మే 18

నెల్లూరుజిల్లాలో మే 15న కలవమూల గ్రామంలో నలుగురు వ్యక్తులపై బోయిరెడ్డి అనేవ్యక్తి వాయగాన 20 మంది కత్తులతో, కర్రలతో దాడిచేయగా ఒక వ్యక్తి చనిపోయాడని, చాలా మందికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ప్రసన్న విశ్వేశ్వరదేవాలయం స్థలముపై పత్రిక వివాదంవల్ల బోయిరెడ్డి ఇంకా 20 మంది, తొడ్డుకుర చిన్న రమణయ్య మరో ముగ్గురిపై దాడిచేసి రమణయ్యను అల్లెంతో పొడిచి చంపారని వినబడుతున్నది. పోలీసులు వెళ్లడిస్తున్నారు.

జూన్ 10న శ్రీమతి గాంధి రాయ్‌పూర్ జిల్లా పర్యటన

న్యూఢిల్లీ, మే 18

జూన్ 10వ తేదీన మధ్యప్రదేశ్‌లోని రాయపూర్ జిల్లాలో కాటుకం తీర్చదిన ప్రాంతాలను శ్రీమతి ఇందిరా గాంధి పర్యటిస్తారు. ఈ సమాచారాన్ని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ అర్జున్ సింగ్ ప్రకటించారు. జూన్ 11 సాయంత్రం పరిషత్‌లో అఖిలభారత యువజన కాంగ్రెస్ సదస్సు కు ప్రారంభోత్సవం చేస్తారు.

విద్యా సంవత్సర ప్రారంభంలో జర్గుతుందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మే 18

రాష్ట్రంలోని ఆంధ్ర ఉస్మాని. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు కొత్త వైస్ ఛాన్సలర్లు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో నియమింప బడుతారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు సూచించారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి సవరింపబడిన ఈ విశ్వ విద్యాలయాల చట్టాలను అనుసరించి ఈ చట్టాలు అమలులోకి వచ్చిన తొంబదిరోజుల లోగా వైస్ ఛాన్సలర్లను నియమించాల్సి ఉన్నది ఈచట్టాలు కొత్తగా రాష్ట్ర గవర్నర్ ఆమోదాన్ని పొందాయి. ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటించిన తేదీనుండి ఈ చట్టాలు అమలులోకి రాగలవు.

జవహర్‌లాల్ స్మారకనిధి

మే 27తో అంతకుముందు వారంలో ఆంధ్రప్రదేశ్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధికి విరాళాల వసూలు ఉద్యమం చేయబడుతుందని మే 27వ నెహ్రూ రెండవ వర్ధంతి అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు నెహ్రూ స్మారకనిధికి రు 32 లక్షలు వసూలుచేయబడినవి. దేశములోని మిగతా రాష్ట్రములోని ఇంకా మొత్తం వసూలు చేయబడలేదు మన రాష్ట్రంలో ఈనిధి మొత్తం 1 88 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించబడినది.

1947, ఆగస్టు 14 కు పూర్వమున్న సరిహద్దుల పునరుద్ధరణ

తమ ఎన్నికల వివాదంగా ఉండగలదని హిందూ మహాసభ ప్రకటన

గ్వాలియర్, మే 18

రానున్న ఎన్నికలలో అన్నిజాతీయ శక్తులతోనూ సహకరించుటకు అఖిలభారత హిందూ మహాసభ నిశ్చయించింది.

ప్రస్తుత ఎన్నికల విధానం వివరీత భిన్నమే కూడిపడగుటచేత జాతీయ సంఘాలు స్వార్థపరులు, పెట్టుబడిదారులు, విదేశీ శక్తులు లాభిస్తున్నాయని సభ ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొనబడింది

తమ ఎన్నికల ప్రణాళికకు ఇదే ప్రాతిపదికగా సభవారి అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

అఖండ భారతాన్ని సాధించుటకు, 1947, ఆగస్టు 14 వ తేదీకి పూర్వమున్న సరిహద్దులవరకూ ప్రభుత్వ అధికారాన్ని విస్తరింపచేయటం మన పవిత్ర లక్ష్యాన్ని నిర్వర్తించటంవంటి విషయాలు తమ ఎన్నికల ప్రణాళిక రచనలో ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తాయని చెప్పారు

ఆర్థిక విషయాలమీద సభవారు ఆమోదించిన తీర్మానంలో ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని నిశితంగా విమర్శించారు అని పూర్తిగా తప్పనీ, పైగా అసమర్థులు అనర్హులైన ఉద్యోగులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెసు మార్క్సు పోకడలను అనుసరించరులకూ, గుండాలకూ లాభం చేకూర్చినదని అన్నారు.

ప్రభుత్వ రంగాన్ని, వాణిజ్యం, పరిశ్రమలలో ప్రభుత్వ జోక్యాన్ని విరుచుకుపడినారు

కామన్‌వెల్తు మిత్ర సమాఖ్య

లివర్‌పూల్‌లో ప్రధాన కార్యాలయం

లివర్‌పూల్, మే 18

కామన్‌వెల్తు దేశాలలోని ప్రజల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో ఏర్పడిన కామన్‌వెల్తు మిత్ర సమాఖ్య ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవం లివర్‌పూల్‌లో ఇటీవల జరిగినది అంతర్జాతీయ మిత్ర సంబంధాలను పెంపొందించే లివర్‌పూల్‌లో యీ కార్యాలయం ఏర్పాటుకావడం చాలా సమంజసంగా ఉన్నదని ప్రారంభోత్సవ సభలో కామన్‌వెల్తు పరిపాలనాధికారి ఎస్. కెన్నారెడ్డి అధ్యక్షత వహించారు దీనికి ఎం.ఎల్ బు సంఘాయత్ సమితులు ఫ్లాన్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు హాజరయినారు. కాంగ్రెస్ జనరల్ ఎన్నికల ప్రచారానికి గ్రామసంతా సర్ పురు. [illegible] కోటి 8 లోట్లు వచ్చాయి.

కాంగ్రెస్ జనరల్ ఎన్నికల ప్రచారానికి రు. 2 లక్షలు

హైదరాబాద్ జిల్లాలో సేకరించడానికి నిర్ణయం

హైదరాబాద్, మే 18

వచ్చే జనరల్ ఎన్నికలకుగాను హైదరాబాదుజిల్లా కాంగ్రెస్ కమిటీ రెండు లక్షల రూపాయలను కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికయి సేకరించ నిర్ణయించింది. ఈ నిధికి రు. 5 0 రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి విరాళాన్ని ప్రకటించి అప్పటికప్పుడు రు 2500 సేకరించారు హైదరాబాదు జిల్లాలో కాంగ్రెస్ పక్షాల చేర్పించుటకు ప్రత్యేక ఇద్యమాన్ని ప్రారంభించుటకు నిర్ణయించడమైంది. నిన్న జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొనడమైంది ఈ సమావేశానికి ఎస్. కెన్నారెడ్డి అధ్యక్షత వహించారు దీనికి ఎం.ఎల్ బు సంఘాయత్ సమితులు ఫ్లాన్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు హాజరయినారు. కాంగ్రెస్ జనరల్ ఎన్నికల ప్రచారానికి [illegible] గ్రామసంతా సర్ పురు. [illegible] కోటి 8 లోట్లు వచ్చాయి.

విరాళాలు సేకరించుటకు నిర్ణయము తీసుకొనబడినది.

ఎన్నికల ప్రచారానికి రు. పదివేలు విరాళ మిచ్చినవారు: ఎస్. కెన్నారెడ్డి, ఆమోహన్ రెడ్డి, అనంత రెడ్డి, వీరమల్ల ఎ. వి. రామారావు, కె. వరమయ్య, కె. వి. రంగారావు, బి. రామారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, లక్ష్మా రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎస్. వెంకటరామ్‌రెడ్డి, కె. ప్రభాకర్‌రెడ్డి, శ్రీమతి శశికళమ్మ.

కరీంనగరు ఎల్డరుమెంబర్‌గా శ్రీ అబ్దుల్ జబ్బారు

కరీంనగర్, మే 18

శ్రీ అబ్దుల్ జబ్బార్ కరీంనగర్ పురపాలక సంఘ ఎల్డర్ మెంబర్‌గా ఎన్నికయినారు. ఈ ఎన్నిక మే 10వ తేదీన జరిగింది. వీరికి 9 వోట్లు, ఓడిన [illegible] కోటి 8 వోట్లు వచ్చాయి.

లారీ ప్రమాదములో నల్గురి చెంచుల మృతి

నేరాన్ని కప్పిపుచ్చుటకు లారీ యజమాని ప్రయత్నం

హైదరాబాదు, మే 18

లారీ ప్రమాదంలో మరణించినవల్లూరు చెంచులనుతీసుకూచారం పొక్కకుండా ఉంగుటానికయి అడవిలో లారీ డ్రయివరుమరికొందరు కలసి ఆశవాలను కాలబెట్టిన ఉదంతం తెలియవచ్చింది. ఈ సంఘటన కర్నూలు జిల్లా చిన్నమంతవాల్ గ్రామంలో ఈనెల 10 వతేదీనజరిగింది,

ఈ లారీలో ప్రయాణించి గాయాలతో బయటపడిన ఆంతక్క బిక్క కర్నూలు పోలీస్ స్టేషనుకు ఫిర్యాదు చేశారు.

మే 10వ తేదీ నగలు బాల్లు గంటలకు ఈ లారీ ప్రమాదానికి గురైందట ఈ ప్రమాదంలో 4గురు చెంచులు మరణించారు. ఈ లారీ యజమాని అందులో ప్రయాణంచేసున్న మిగతావారు ఈ ప్రమాదాన్నిచూచి భయభ్రాంతులయి ఈఉదంతాన్నికప్పిపుచ్చ ప్రయత్నించి చనిపోయిన వల్లూరినిఅడవిలోనికి తీసుకొనివెళ్ళి కాలబెట్టారు.

....

శ్రీ సోమసుందరరావు

హైదరాబాదు, మే 18

హైదరాబాద్ టౌన్ ప్లానర్ సోమసుందరరావు టౌన్ ప్లానింగ్ డైరెక్టరుగా ప్రమోటు చేయబడినారు.

పంచాయతీ వ్యవస్థపై ప్రభుత్వపు చిన్నచూపు

శ్రీ జయప్రకాశ్ నారాయణ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మే 18

కేంద్రపాలితప్రాంతాలు కొన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు, శాసన సభ్యులు, అధికారులు రాజ్యాంగంలో పొందుపరచబడి జాతీయ కలలుకన్న పంచాయతీ రాజ్యవ్యవస్థ నిష్క్రియంగా పనిచేయకుండా చేస్తున్నారని ప్రజాప్రజాశ్ నారాయణ్ విమర్శించారు.

అఖిలభారత పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షోపన్యాసంచేస్తూ వీరి విషయాన్ని తెలిపారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మరణానంతరము పంచాయతీరాజ్యం వ్యవస్థ మీద కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారిందని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ప్రధాని నెహ్రూకూడా, వారి కుమార్తెగూ అతి పన్నిహితులయిన శ్రీ కామరాజ్ ఈ వైఖరికి మూలకారకులని తమ అభిప్రాయముకాదు టూ యదార్థంగా జరుగుతున్న విషయమిదే నని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

పంచాయతీరాజ్ పైరెక్టర్ కేంద్రాల నిర్వహణకు కేటాయించిన డబ్బుకు కోతపెట్టడం అసలు ఇట్టి కేంద్రాలనే కొన్ని రాష్ట్రాలు ఎత్తివేయటంచూసే ప్రభుత్వమే వీటిమీద తనిఖీలను తప్పుకున్నదని స్పష్టపడుతున్నదన్నారు. దీని ప్రభావం ప్రజల మీద, గ్రామీణ పరిశ్రమలమీద, అధికార వికేంద్రీకరణమీద ప్రసరుతున్నదని అన్నారు.

రాజస్థాన్‌లో ఖైదీరాగిగనుల ప్రాజెక్టు

1969 లోగా ప్రారంభం

న్యూఢిల్లీ, మే 18

రాజస్థాన్‌లో ఖేత్రీ రాగి ఘనుల ప్రాజెక్టు కాలూకూ పని 1969 సంవత్సరాంతంలో ప్రారంభించ బడుతుందని అనిస్తున్నారు ఏటా దిగుమతి చేసుకుంటున్న 21000 టన్నుల రాగి ఉత్పత్తి చెయ్యడానికి దీనిద్వారా ఉపయుక్తమయ్యే అవకాశం ఉన్నదని అనిపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఖర్చు రూపాయలు 24 కోట్లు అవుతుందని జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ కాలూకు పడవ వార్షిక నివేదికలో ఈ విషయాలు వెల్లడిఅయ్యాయి.

కాటుక నివారణకై రు 200 కోట్లు

అవసరమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మే 18

దేశపు వివిధభాగాలలో నిర్వహించే కాటుకాన్ని శాస్త్రీయ ప్రాతిపదికపై నిర్మూలించుటకు పాల్గవ ప్రణాళికా కాలంలోరు.200 కోట్లను ప్రత్యేకించడం తగునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు. కాటుకాశక్తి అయ్యేప్రాంతాలకై పనుగడ పథకాన్ని తయారుచేసి అమలు పరచాలని తెలిపారు ఈయేటి మాదిరిగా పనులోట్ల కాటుక పరిస్థితులు ఏర్పడితే తట్టుకొనడం ఇబ్బంది అవుతుందన్నారు.

జాతీయాభివృద్ధి కౌన్సిల్ వచ్చే సమావేశంలో తాము ఈ ప్రతిపాదనను చర్చకు పెట్టగలమని తమ ప్రతిపాదనను మైసూరు మహారాష్ట్ర ముఖ్యమంత్రులు బలపరుస్తారని అనిస్తున్నామని అన్నారు.

....

రాయ్‌పూర్, మే 18

ఆంధ్రప్రదేశ్ నుంచి రాయ్‌పూర్ జిల్లాకు వరి విత్తనపు ధాన్యాన్ని తీసుకొని మూడు ప్రత్యేక రైలు బండ్లు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ఈ జిల్లాకు ఒక కిలోమీటర్ల వరి విత్తనాలను సరఫరా చేస్తున్నది-

పోలియో నిర్మూలనకు కొనగిన్ సూచన

ప్రయాణం

పారిస్, మే 18

అక్కడ్ రిపబ్లిక్‌లో ఎనిమిది రోజులు పర్యటించిన తర్వాత పోలియో నిర్మూలనకు కొనగిన్ చేసిన సూచనలు మాస్కో వెళ్ళారు. పోలియో నిర్మూలనకు వాక్సిన్ వాడకం, యు-ఎ-ఆర్- ప్రధాన అధికారులు స్వాగతం తెలిపారు.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, మే 18

వరంగల్ జిల్లా పర్కాల తాలూకాలోని చేనుకల్లు, ఎర్రపేట గ్రామాలలో అయిదు పారిశ్రామిక సర్వీసులకు, 28 వ్యవసాయ సర్వీసులకు, 100 ఇండ్లకు, 40 వీధిదీపాలకు సుమారు రూ 1.48,620 ల వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చినట్లు ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి వ్యవహారాల మండలి చీఫ్ ఇంజినీరు ఆమోదించారు.

కాంగ్రెస్ జనరల్ ఎన్నికల ప్రచారానికి రు. 2 లక్షలు

హైదరాబాద్ జిల్లాలో సేకరించడానికి నిర్ణయం

హైదరాబాద్, మే 18

వచ్చే జనరల్ ఎన్నికలకుగాను హైదరాబాదుజిల్లా కాంగ్రెస్ కమిటీ రెండు లక్షల రూపాయలను కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికయి సేకరించ నిర్ణయించింది. ఈ నిధికి రు. 5 0 రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి విరాళాన్ని ప్రకటించి అప్పటికప్పుడు రు 2500 సేకరించారు హైదరాబాదు జిల్లాలో కాంగ్రెస్ పక్షాల చేర్పించుటకు ప్రత్యేక ఇద్యమాన్ని ప్రారంభించుటకు నిర్ణయించడమైంది. నిన్న జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొనడమైంది ఈ సమావేశానికి ఎస్. కెన్నారెడ్డి అధ్యక్షత వహించారు దీనికి ఎం.ఎల్ బు సంఘాయత్ సమితులు ఫ్లాన్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు హాజరయినారు. కాంగ్రెస్ జనరల్ ఎన్నికల ప్రచారానికి [illegible] గ్రామసంతా సర్ పురు. [illegible] కోటి 8 వోట్లు వచ్చాయి.

భారత రక్షణ చట్టం సరిహద్దు ప్రాంతాలకు వర్తింపు

పార్లమెంటులో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

భారత రక్షణ చట్టాన్ని మరు ముందు అస్సాం, నాగాలాండ్, మణిపూరు, త్రిపుర, జమ్మూ-కాశ్మీరులకే వర్తింప చేయుటకు భారత ప్రభుత్వం నిర్ణయించినదని నేడు పార్లమెంటులో హోంమంత్రి శ్రీ నందా తెలిపారు.

అత్యవసర పరిస్థితి తొలగించుటకు ప్రభుత్వం యొక్క ఈ నిర్ణయం పెద్ద తప్పు కాగలదన్నారు- హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ అయి సుబులాల్ హాథీ పార్లమెంటుకిచ్చిన సభలో ప్రభుత్వపు ఈ నిర్ణయ ప్రకటనను చదివారు లోక సభలో ప్రతిపక్షాల వాయులు ప్రభుత్వపు యొక్క ఈ నిర్ణయం సగం మనసుతో తీసుకున్నదని ప్రస్తుత స్థితిగతులు అత్యవసర పరిస్థితిని కొనసాగించవలసిన అవసరాన్ని సూచించడంలేదని అన్నారు. రాజ్య సభలో హోంమంత్రి యొక్క ప్రకటనపై చెప్పిన విమర్శలూ రాలేదు.

పైన పేర్కొన్న పరిహద్దు ప్రాంతాలు కాక మిగతా దేశములో భారత రక్షణచట్టం మరియు విధ్వంసకాండ నిరోధక ప్రభుత్వమే అధికారాన్ని కలిగి ఉంటుంది కాని రాష్ట్ర ప్రభుత్వాలు ఈచట్టం మరియు విధ్వంసకాండ నిరోధక చట్టాలను అమలుపరచడానికి వీలుండేటట్లు కేంద్ర ప్రభుత్వమువారా ఈ చట్టాన్ని దీనికి కంటే ముందరిచిన విధ్వంసకాండలను పారరక్షణ మరియు దేశరక్షణ అవసరాలకే అమలు పరుస్తుంది- కశ్మీర్ పరిస్థితులు, గూఢచారులు, కశ్మీర్ భూభాగం లేక కశ్మీర్ ఆక్రమణల భూభాగము నుండి మన దేశానికి వ్యక్తుల రాకపోకల అడుపు చేయడం కశ్మీరులో ఉన్నత్రిపాస్తుల కంట్రోలుకు ఈచట్టం అమలు పరిమితం చేయబడుతుంది.

....

అస్సాం రెవెన్యూ మంత్రి మృతి

షిల్లాంగ్, మే 18

అస్సాం రెవెన్యూమంత్రి సిద్ధిశాఖ్ శర్మ నేటి రాత్రి మరణించారు వీరి వయస్సు 77 సంవత్సరాలు.

మైసూర్‌లో అనావృష్టి

న్యూఢిల్లీ, మే 18

అనావృష్టి కారణంగా మైసూరు రాష్ట్రంలో కేవలం 33శాతం నెలకొల్పబడుతున్న [illegible] మరియు [illegible] రాష్ట్ర [illegible] 25 లక్షల దూపాయలను [illegible] చేసింది అంతేగాక [illegible] పనులు ప్రస్తుతం కావులలో నిరుద్యోగ నివారణ పథకాల ద్వారా పనులు చూపించినట్లు తమ పెట్టిన స్థానాభివృద్ధి కార్యక్రమాలకు గూడా కొంతధనాన్ని మళ్ళించుటకు జరిగింది. ఈ నివారణ కార్యక్రమాన్ని మరుపుగా చేయగా జరిపించడానికి స్థానిక అవసరాలకు కావలసిన ధనాన్ని మళ్ళించే అధికారము కాలూకా అధికారులకు దీపూటీమీ మనర్లకు ఇవ్వబడింది (యు పి యస్)

....

కాన్పూరులో పారిశ్రామిక పరిశోధనా క్షేత్రం

లక్నో, మే 18

కాన్పూర్‌లో కొత్త పారిశ్రామిక పరిశోధనకు నెలకొల్పేందుకుగాను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ ఐ టి) కాన్పూర్ వారు ప్రణాళిక ప్రతిపాదనను తయారుచేస్తున్నారని అనిపిస్తున్నారు. ఈ పథకాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిందని తెలుస్తున్నది.

50 లక్షల రూపాయలు వ్యయమయ్యే ఈ పథకానికి ఐ ఐ టి పరిధిలో ఖల్యాణ్‌పూర్- పంట మధ్య ప్రాంతంలో మారు ఎకరాల భూమి సేకరించబడుతుంది. మానవులు నెలకొల్పబడే పారిశ్రామిక పరిశోధనలో పారిశ్రామిక పరిశోధనా క్షేత్రంగా నిర్వహించబడుతుంది. (యు పి యస్)

....

మతూచివల్ల అర్గురి మృతి

హైదరాబాదు, మే 18

మతిర తాలూకా అనలాపుము గ్రామంలో గత వారం మతూచి వ్యాధి వల్ల అర్గురు మరణించారు.

వర్షాభావానికి లోనైన ప్రాంతాలలో పనులు

కేంద్ర ప్రభుత్వ పరిశీలన కమిటీ సూచన

న్యూఢిల్లీ, మే 18

విలయిసంత వరకు మరొక సారి కరువు పరిస్థితులు ఇవుడు కరువుకు లోనయిన ప్రాంతాలలో రాకుండా చూచుటకు తగిన కార్యక్రమాలను వాల్లవ పరిశీలించి పొందుపరచాలని, ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పరిస్థితుల మీద సర్వేజరిపిన కమిటీ సిఫార్సు చేసింది.

ఈ కమిటీ నల్గొండ, అనంతపురం, కర్నూలు జిల్లాలలో కరువుకు గురైన ప్రాంతాలలో పరటించింది. కాగా దున్నపాగరు ప్రాంతాలను కూడా కమిటీ సభ్యులు చూడవచ్చారు.

ఈ కమిటీ నివేదికను నిన్న కాబ్యనేషనలు వ్యవసాయమంత్రి సమర్పించారు

మామూలుగా కరువు పరిస్థితులలో పుట్టే, పని వెదుకొంటూ మనుషులూ, గానుగేరు పశువులూ ఇతర ప్రాంతాలకు వలసపోయిన మాదనలు తమకు కానరాలేదన్నారు. పశులూ, పశువులూ కూడా చిక్కి శల్యం కాలేదన్నారు. పనులు లేక పోతే ఉన్నవారికి అవసరముగా కూలీలు లేకపోవలసింది; అట్టిమాదనలు కూడా లేవని కమిటీ రిపోర్టులో పేర్కొనబడి.

అనంతపురం జిల్లా, గుంటూరుజిల్లాలోని కొన్ని ప్రాంతాలూ, విశాఖపట్టణం జిల్లా వర్షాభావానికి గురైనాయి అందువల్ల ఈ ప్రాంతాలకు ప్రాణాలే నీరు, పశువులకు మేత సప్లయి చేయవలసి వుంటుందని రిపోర్టు సూచించింది

ప్రజలకు పనులు చూపుటకు భూపాల సంరక్షణా కార్యక్రమాన్ని విస్తరించి కొనసాగించటం మంచిదని కమిటీ సూచించింది. అనంతపురములో పశువులకు పరిశీలించవలసి ఉన్నట్లు కూడా రిపోర్టు ప్రకటించింది.

ఈ విధంగా కర్నూలు పనులకు వేతనాలు రు 1.50 కంటె మించి ఇవ్వరాదని కూడా కమిటీ సూచించింది.

క్రుంగిపోతున్న సిమ్లా పర్వతాలు

న్యూఢిల్లీ, మే 18

గతకొండు దశాబ్దాలలో సిమ్లా పర్వతాలు కనుండి 1 అడుగులవరకూ భూమిలోకి క్రుంగిపోయినట్లు ఇటీవల జరిపిన భూగర్భ శాస్త్ర పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇందువలన కలవరపడవలసిందేమీలేదని ఈ పర్వతాల లోపలి భాగము "డొల్లు"గా ఉండటం వలన ఇది అణగి పోవటము జరుగుతున్నదేగాని భూమిలోకి క్రుంగటము లేదని. భూభౌతిక శాస్త్ర నిపుణులు చెప్పుతున్నారు. (యు పి యస్)

అందోళన కొనసాగించుటకు వియత్నాం బౌద్ధుల నిర్ణయం

సాయిగాన్, మే 18

సైగాన్ సైనిక ముఖాలు వ్యతిరేకముగా జాము అందోళన కొనసాగిస్తామని మధ్య ప్రాంత బౌద్ధులు ప్రకటించారు.

సాంఘిక సంస్థల నాయకులు వర్గాలు మంది శాంతిమార్గంలో పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

ప్రభుత్వం కొన్ని ప్రజాస్వామ్య సంస్థలు ప్రభుత్వానికి సహకరించాలని కోరుతూ విజ్ఞప్తి ప్రకటించారు.

ముఖ్య విజ్ఞప్తి అమెరికా ఇతరులు ఉద్దేశ్యం చదివింది.

రిపబ్లిక్ స్థాపన, మిలిటరీ పాలనకు వ్యతిరేకముగా పోరాడుట, కమ్యూనిస్టుల మీద విజయాన్ని సాధించుట, ఇదే తమ ధ్యేయమని వీరు ప్రకటించారు.

సైగాన్ ప్రభుత్వము నియమించిన కొందరు, సైనిక అధికారులతో జాము సహకరించమని వీరు ప్రకటించారు.

జాపాంగులోని ప్రధాన దేవాలయములో బౌద్ధులు కొందరు నిరశన ప్రదర్శనము కొనసాగిస్తున్నారు ఇలాగే సైగాన్‌లో బౌద్ధసంస్థలు కూడా నిరశన ప్రదర్శనము చేయుటకు నిశ్చయించినవి.

కొనసాగుండలికి కాంగ్రెసు అభ్యర్థుల

కొత్తఢిల్లీ, మే 18

స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి శాసనమండలికి పోటీ చేయుటకు, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారి నిర్ణయ చేసింది:

మార్పు గోదావరిజిల్లా శ్రీయుతులు ఆర్. రామలింగారెడ్డి, ఉండవల్లి యస్ మూర్తి రాజు వీరిద్దరూ విస్తృతము శాసనమండలి సభ్యులుగా వున్నారు.

పశ్చిమగోదావరి శ్రీయుతులు ఎ. ప్రభాకరరావు, తుమ్మపల్లి వి. రావు (రెండవది శాసనమండలి సభ్యులు).

కర్నూలు శ్రీయుతులు కె. పి. రాఘవరెడ్డి లేక పద్దూరి బ్రహ్మారెడ్డి అనంతపురం శ్రీ జి. రాగ సుబ్బారెడ్డి కడప శ్రీ పి. గంగిరెడ్డి.

జాతీయమాన పంచాంగము
వైశాఖ కృష్ణ చతుర్థి
వ 3-33 వరకు రా 1-5
ఉవ 8-14 మొ: 10-34 వరకు
(శాలివాహనశకము: 29-2-1888)
19-5-1966 గురువారము

గోలకొండ పత్రిక

కోడ్ నెం. 35280

19 మే 1966 గురువారం

పాక్-చైనా సన్నాహాలు

—(ఎ)—

తిరిగి మన దేశపు పొలిమేరలలో యుద్ధవాయలు కదులుతున్న సూచనలు కనపడుతున్నాయి. "తాష్కెంట్ ఒప్పందం" నిజంగానే గాలికి కదులుతున్న కాగితపు ముక్కలా వుంది. పాకిస్తాన్ మళ్ళీ తన నిజస్వరూపాన్ని ప్రదర్శించడానికి తహతహలాడుతున్నది.

భారత ఉత్తర సరిహద్దు ప్రాంతాలకు ఆవల చైనా చేస్తున్న సైనిక సన్నాహాల పట్ల పాకిస్తాన్‌కు చైనా కాగితపుల్ల లభిస్తున్న ఆయుధ సంపత్తిపట్ల నిర్ణయ లోకసభలో సభ్యులు ఆందోళన లేవనెత్తగా రక్షణ మంత్రి శ్రీ చవ్హాన్ యథావిధంగా నే హామీ ఇచ్చారు వర్షాకాలంలో చైనా మళ్ళీ చాడిచేసే ప్రమాదంలేదని కూడా ఆయన స్పష్టీకరించారు.

కాని పరిణామాలు మాత్రం క్రమంగా పాకిస్తాన్ యుద్ధ సన్నాహాల వైపు చైనా దురాక్రమణ వైపు ఖరిని సూచిస్తున్నాయి.

కాశ్మీర్‌లో మళ్ళీ పాక్ ఏజంట్ల దుశ్చర్యలు ప్రారంభమైనాయి. వాటికి చిహ్నంగా మొన్న కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి యం సాదిక్ పై హత్యాప్రయత్నం. కాశ్మీర్‌లో పాక్ గూఢచారులే కాకుండా ఇంకా మరెన్నో శక్తులు ఎప్పటికప్పుడు ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించి దేశరక్షణను ప్రమాదంలోకి లాగుతున్నాయి. ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టి తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి మన గూఢచారి శాఖను పటిష్టం చేయవలసిన అవసరమెంతో వుంది. కాని దురదృష్టవశాత్తు ఈ శాఖ ఇంతవరకు తన అసమర్థతను మాత్రమే నిరూపించుకుంది.

గడచిన వాలుగేళ్ళలో దేశం రెండు దురాక్రమణలను ఎదుర్కొని, వున్న భూములను కోల్పోగించుకున్న తర్వాతకూడా మన గూఢచారిశాఖ విపత్కర పరిస్థితులను కనిపెట్టకపోవడం ఆశ్చర్యమే.

పాకిస్తాన్ భారత సైనికుల చేతులలో చావుదెబ్బతిన్న తరువాత చైనా భాయీలను పిలిపించి దెబ్బకు తిరుగుడానికి కారణాలు ఏమిటో అంచనాలు వేయిస్తున్నది. చైనా యుద్ధ నిపుణుల సహాయం పొందుతున్నది. ఎర్ర కమ్యూనిస్టు అధినేతల హామీను పొందక్రమంగా కోలుకొన్నది మళ్ళీ సరిహద్దు ప్రాంతాలలో అలజడిని ఆరంభించాలని ఉబలాటపడుతున్నది.

ఇప్పుడు చైనా మూడో కాయిలు ప్రయోగం విజయవంతంగానే చైనా అణ్వస్త్ర బలం పాకిస్తాన్‌కు అండగా వున్నా అశ్చర్యం లేదు. చైనా భారత్‌పై జాంతులను చేయదని భారత అతివాద కమ్యూనిస్టు నాయకులు విశ్వసించినా ఆ కల కూడా కల్లకావడానికి చైనీయులు వెనుదీయరు.

మన అత్తమిత్రులుగా వున్న రష్యా అధినేతలు కూడా చయినాకు అవసరమున్నప్పుడు అన్నివిధాల సహాయం అందించడానికి ముందడుగు వేయగలరు.

నిన్న సాయంత్రము కాట్మాండులో రష్యన్ రాయబారినేపాలీ ప్రతిభా విలేఖరులతో ముచ్చటిస్తూ ఆ పై అంశాన్ని మరొకసారి స్పష్టికి తెచ్చారు. ఏ దేశమైనా ఎలాంటి ఆయుధంతోనైనా చయినాపై దాడిచేస్తే రష్యా ఆప్పుడున్న ఒప్పందం దృష్ట్యా చయినాకు సైనికంగా తోడ్పడక తప్పదని స్పష్టీకరించాడు. రష్యా—చయినాల మనస్పర్థలు కేవలం అంతర్గతలోలు తప్ప కమ్యూనిస్టు సోదరుల భేదాభిప్రాయాలు తప్ప అసలు శత్రుత్వము కాదని తేలిపోయింది. రష్యన్ నాయకులు మనకు అండగా వుంటామని చెబుతూ వున్నా, పాకిస్తాన్ నాయకులను కూడా పంచి చేసుకోడానికి మరో ప్రక్క ప్రయత్నాలు చేస్తున్నారు.

తాష్కెంటు ఒప్పందంపట్ల భారత్‌కువున్న విశ్వాసం చిత్తశుద్ధి పాకిస్తాన్‌కు మొదటి నుండి లేవు. ఈ అనుమానాలన్నీ సంఘటనలద్వారా ధృవపడుతున్నా రష్యా, పాకిస్తాన్ నాయకుల్ని ఇంతవరకు ఎన్నడూ మందలించలేదు. రష్యన్ నాయకులు మందలిస్తూనే వున్నారని మన నాయకులు అనుకోవడం తప్ప యథార్థంగా ఆ పని జరగలేదు.

మన దేశం తన సరిహద్దులు పొడుగునా మన సాయుధ దళాలతో సర్వసిద్ధంగా అప్రమత్తంగా వుటూ అవసరమైన జాగ్రత్తా చర్యలను తీసుకోవడం తప్ప మరో మార్గం లేదు.

ఆలీన విధానాన్ని ఆచరిస్తున్న మనం అన్ని దేశాలతో సఖ్యతను సాధించాలని ప్రయత్నించినా అవసరమైనప్పుడు ఏ ఒక్క దేశం సహాయపడకుండా చివరకి సానుభూతి కూడా చూపని స్థితివస్తే అంతకంటే విషాదకరస్థితి వుండదు.

అందువల్ల సైనిక రీత్యా, ఆయుధ శక్తిరీత్యా కూడా మనం స్వయం సమృద్ధతను సాధించవలసిన ఆగత్యం వుంది.

పాక్ ఆక్రమిత కాశ్మీరులో విస్తృతంగా గెరిల్లా శిక్షణ

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ వివరణ

న్యూఢిల్లీ, మే 18

కాశ్మీర్‌లో విధ్వంసక చర్యల కొనసాగిస్తూనే పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలకు పెద్దపెట్టున గెరిల్లా యుద్ధరీతుల్లో శిక్షణ ఇస్తున్నదని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి జి.ఎం సాదిక్ తెలిపారు

శ్రీనగర్ నుండి నేడు ఇచ్చటికి వచ్చిన కాశ్మీర్ ముఖ్యమంత్రి పాలనా విషయాలకు సంబంధించి పూంచ్ మీద పాకిస్తాన్ యొక్క ఈ చర్యలు కాస్త కొటి ఒప్పందానికి విరుద్ధమన్నారు. పాకిస్తాన్ భారత ప్రధానులు గూర్చి ప్రకటన ప్రభుత్వం సోవియటు యూనియన్‌కు తెలుపాలన్నారు.

కాశ్మీర్ లోయలోకి పాకిస్తాన్ తిరిగి పెద్దపెటున తన ఏజెంట్లను పంచ మూగ్గురు ఇతరులు తగు జాగ్రత్తగా ఉన్నారని వి దోహదకరచరణల పాలించి శాంతి భద్రతలకు భంగం కలిగించటానికి పాకిస్తాను చిన్న ఇట్లలో తమ బారిన కాశ్మీర్‌లోకి పంపే ప్రయత్నం చేయవచ్చు శ్రీ సాదిక్ విలేకరులకు తెలిపారు.

ఆశియాలో మితిమీరిన అమెరికా జోక్యం

రక్షించేవారికీ-రక్షితునకూ మధ్యనున్న అనమానత్వపు తొలగింపునకు రాక్ ఫెల్లర్ సూచనలు

న్యూయార్క్, మే 18

అమెరికా, వియత్నామ్ తరహా ప్రాంతాలలోనికి అతిగా జోక్యం కలిగించుకొంటున్నట్లు కనపడకుండా ఆశియా సోషలిస్టులకు ఇవ్వవలసిన సహాయము అమెరికా సహాయముతో ఒక ప్రణాళికను రూపొందించాలని రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ అధ్యక్షులు జాన్ రాక్ ఫెల్లర్ సూచించారు.

దూరప్రాచ్య అమెరికా పారిశ్రామిక వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆశియా ప్రజల మీద అమెరికా వారి ప్రభావం అధికమయ్యేట్లు చూడటం అవసరమన్నారు.

వియత్నాంలో అమెరికావారు అదికంగా ఉండటం, అమెరికా ఫౌండేషన్ పై భారత పార్లమెంటులోనూ, పత్రికలలోనూ తీవ్ర విమర్శకు గురవటం చాలా నష్టకరమని రాక్ ఫెల్లర్ అన్నారు. అమెరికాతో రక్షణ సంధి చేసుకోవటంవల్ల అనవసరంగా జాము ఆశియాలో జరిగే పెద్ద యుద్ధములోకి తమను లాగుతారేమోనని ఆ పాన్ భయపడుతున్నదన్నారు.

"మనం ఉండటముచేత ఆత్మరక్షణ వారికి సాధ్యమైంది; జాని ఇది వారికి ఆత్మగౌరవ రక్షణ సమస్యగా తయారైంది. తమ విధంగా రక్షకులకూ-రక్షించే వారికిమధ్య అసమానత్వం ప్రకటించింది.

ఈ లోపంవల్లనే పరస్పర అనుమానాలకు కారణమైంది ఈపరిస్థితే పరస్పర సుముఖ విముక్తినిపొంది తమజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటచూస్తున్న గర్వకులూ, దేశసులూ అయిన ప్రాచ్యజాతుల ప్రజలకిది అసంతృప్తి కలిగించింది.

ఈ అసమానతలను తొలగించుటకు రాక్ ఫెల్లర్ మూడుసూచనలుచేశారు జాపాను నిర్వహిస్తున్న బాధ్యతలను అమెరికా, ఆశియావారికి అప్పగించాలన్నది ఈ తొలి మార్గ పథకానికి ప్రాతిపదిక.

(1) ఆగ్నేయఆశియాలో మకాంగ్ లోయ అభివృద్ధి భారత-పాకిస్తాన్లలో నీటిపారుదల అభివృద్ధి పథకం, వీలయితే గంగా, బ్రహ్మపుత్రా నదుల నీటిపారుదల పాత్రపుచేటి పనికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి అమెరికా నిర్వహించాలి

(2) ఆశియాదేశాలు ఒకదానితో నొకటి సహకరించేట్లు అమెరికా ప్రోత్సహించాలి. దీనితోపాటు ఆ దేశాలకు అవసరమైన అర్థిక, సాంకేతిక సహాయాన్ని ఇవ్వాలి.

(3) వీలయినన్ని మార్గాలద్వారా ఈదేశాలకుసహాయాన్ని అందజేయాలి.

ఆంధ్రప్రదేశ్ భాషావిధానం

హైదరాబాద్, మే 18

నెలరోజులు క్రితము శాసనసభలో ప్రభుత్వ మోదాన్ని పొందిన అధికార భాషా బిల్లుకు ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆమోదముప్రకటించలేదు ఈబిల్లు పనసరించి తరువాత కొంత కాలానికి ప్రకటించవలసే తేదీ నుంచి రాష్ట్రములోతెలుగు అధికార భాషా స్థానాన్ని కలిగిస్తుంది అయితే రాష్ట్రములో కొన్ని జిల్లాల్లో ఉర్దూ, కన్నడ మరాఠీ, ఒరియా, తమిళాలు ఎక్కువ ప్రాధాన్యము వహించటము వలన, ఆయాజిల్లాలలో ముఖ్యమైన భాషలు ప్రాంతీయ భాషలుగా గుర్తించబడుతాయి.

15 ఏప్రిల్ 1966 నుండి తమకిష్టమైన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంచి తూర్పు జిల్లాను గోదావరి నెల్లూరు గుంటూరు, కృష్ణాజిల్లాలలో తెలుగు సంపూర్ణముగా గుర్తించవలసిన భాషగా అమలులోకి వస్తుంది కడప, ప్రకాశం కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో తెలుగుతోపాటు ఉర్దూ ప్రాంతీయ భాషగా గుర్తించబడుతుంది అనిపిస్తుంది. అనంతపూర్, కర్నూల్, మెదక్ ప్రాంతీయ భాషగా ఉర్దూతోపాటు కన్నడాన్ని గుర్తించటము జరుగుతుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో తెలుగుతోపాటు ఒరియా ప్రాంతీయ భాషగా గుర్తించబడుతుంది అనిపిస్తుంది. తమిళం జిల్లాలో మరాఠీ, ఉర్దూతోపాటు ప్రాంతీయ భాషాస్థానాన్ని పొందుతుంది. చిత్తూరు జిల్లాలో తెలుగుతోపాటు తమిళం ప్రాంతీయ భాషగా గుర్తించబడుతుంది.

ఈ విధంగా, మొదటిసారి, మిగిలిన రాష్ట్రాలలో, ఆంధ్రప్రదేశ్‌లో నియమించబడే కారణం. చారు నియమించబడే జిల్లాల్లో గుర్తించబడిన భాషలలో ఏకభాషా లోనైనా మంచి ప్రవేశము కలిగి ఉండాలి.

(యు. పి. యస్)

ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సమావేశం

హైదరాబాదు, మే 19

(సం-ప్రెస్) ఏప్రిల్ 25వ తేదీ విజయవాడ సరోత్తమ భవనమందు శ్రీ డా ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి కార్యవర్గములో రాష్ట్ర స్థాయిలో జరుపుటకు అనేక నిర్ణయాలు చేయబడ్డాయి. శ్రీ మాగంటి బాపినీడు, శ్రీ తల్లా ప్రగడ ప్రకాశరాయుడు, శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీ కుందారు చంద్రమౌళీశ్వరరావు శ్రీ కరణి శ్రీనివాసరావు, శ్రీ తల్లా ప్రగడ నరసింహశర్మ, శ్రీ కొదాలి ఆంజనేయులు, శ్రీ కె. వి. యస్- అప్పారావు, శ్రీ కోదాటి నారాయణరావుగారలు పై సమావేశములో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో నిర్మాణ కార్యకర్తల సమావేశం హైదరాబాద్ నగర్‌లో ఈనెలలో జరుపవలెనని, శాంతి సేవ నిర్మాణం నిమిత్తమయి శిక్షణ శిబిరం నడుపవలెనని, తిరుపతిలో గాంధీతత్వ ప్రచార కేంద్రాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. విజయవాడలో గాంధీసర్వక నిర్మాణ కార్యకర్తలకొరకు ఇన్‌చార్జిగా శ్రీ వల్లాపు పరమభూషణ రావుగారిని నియమించారు.

గాంధీనిధి ప్రచారణాళి తరపున ఆంధ్రదేశములో గాంధీ సిద్ధాంతాల పరిచయం చేయటను నిర్వర్తించిన సంస్థల ఆశ్రమాల చరిత్రను ప్రచురించవలెనని, గాంధీజీగురించి ఇప్పటి వరకు తెలుగులో వెలువడిన కవితలను, వ్యాసాలను సేకరించి, కొత్తవాటిని వ్రాయించి సంపుటాలుగా ప్రచురించవలెనని, గాంధీజీ గురించిన మాదిరకను తయారుచేయించవలెనని,అందుకు శ్రీ కొదాలి ఆంజనేయులు,మాగంటి బాపినీడు, శ్రీ దిగవల్లి వేంకట శివరావు గారల సహకారాన్ని కోరుటకు, శ్రీ తల్లా ప్రగడ విశ్వనాథ రాయుడు తెలుగులోకి అనువదించిన శాంతిమార్గాలలో అహింస అను గ్రంథం రెండవభాగం ప్రచురించవలెనని నిర్ణయించారు. పై సమావేశమప్పుడే శ్రీయు- ఎస్- థేర్ డామేర్కొచేరు డా. కె. యల్- గాంధీగారలు కూడా విజయవాడ వచ్చి గాంధీజీవ్యక్తి ఉద్యానవన కార్యక్రమములో పాల్గొన్నారని గాంధీనిధి కార్యదర్శి కోదాటి నారాయణరావుగారలు తెలియజేస్తున్నారు.

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి అమెరికా యురేనియం

కొత్తఢిల్లీ, మే 18

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి ఎన్‌రిచ్‌డ్ యురేనియాన్ని 25 సంవత్సరాలకాలంనప్పలయి చేయుటకు అమెరికా అంగీకరించింది. దీన్ని ఒప్పందము మీద భారత, అమెరికా ప్రతినిధులు సంతకాలు చేశారు

ఆశియాదేశాలకు ఎన్‌రిచ్‌డ్ యురేనియము ఇంత దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద సప్లయి చేయుటకు అమెరికా పూనుకోవడము ఇదే ప్రథమమని అమెరికా రాయబారి ఛార్లర్ బౌల్స్ అన్నారు తారాపూర్ అణుశక్తి కేంద్ర నిర్మాణము అమెరికా సహాయముతో జరుగుతున్న విషయాన్ని విశదపరిచారు.

షార్టెనెడ్ బి.ఇడి. ట్రైనింగు కోర్సులో సీనియర్ ఉపాధ్యాయులకే స్థానమివ్వాలి

తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 18

బిఎస్ కాలేజీలో ప్రభుత్వ ట్రేనింగ్ కాలేజీలో సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రేనెడ్, షార్టెనెడ్ ఉపాధ్యాయుల శిక్షణ నిమిత్తము షార్టెనెడ్ బి ఇడి కోర్సును ప్రారంభించారు.

కాని ఇదే కళాశాలలో భాషా పండితులకు, పి. టి. ఇలకు యం టి. లకు కూడా షార్టెనెడ్ బి ఇడి కోర్సులు చేర్చుకోవడమువల్ల సీట్ల కొరత ఏర్పడింది అవసరం ఏర్పాట్లు జరగలేదు.

ఈ సంవత్సరము మొదట్లో సీనియారిటీ ఆధారముగా ఉపాధ్యాయ అభ్యర్థులను విద్యాశాఖ డైరెక్టరు ఎన్నుకొని ఈకోర్సుకు పంపించారు. కాని ఇప్పటికి 15 రోజులు గడిచినా కళాశాలలో వారిని చేర్చుకోలేదు

ఇప్పుడు కళాశాల ప్రిన్సిపాల్, గ్రేడ్‌లవారీగా సీనియారిటీ ఆధారం చేసుకొని అభ్యర్థులను పిలిచి ఎన్నుకొంటున్నారు ఎక్కువ వేతనాలవ్వ ఉపాధ్యాయులకు మాత్రము ప్రాముఖ్యమిచ్చి తక్కువ స్కేళ్ళు ఉన్నవారిని చేర్చుకోవడములేదు వారు విద్యాశాఖలో ఎన్నో సంవత్సరాలు పని చేస్తున్నా సర్వీసును పరిగణించకపోవడము న్యాయ సమ్మతము కాదు షార్టెనెడ్ బి. ఇడి కోర్సు సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులకు ఉద్దేశించబడినందున వారికి మొదట ప్రాముఖ్యము నివ్వాలని విన్నవిస్తున్నారు ఈ ఉపాధ్యాయులు కోరుతున్నారు

సెక్షన్‌లో జరుగుతున్న అవకతవకలను తొలగించడానికి ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలని పత్రము లో తెలంగాణ ప్రాంతము ఉపాధ్యాయుల తరపున శ్రీ ఎ డి రాజమౌళి అనే ఉపాధ్యాయులు జూన్ మొదటి తేదీ నుండి శాసనసభ ఎదుట నిరాహారదీక్ష జరపడానికి నిశ్చయించుకున్నారు.

సాదిక్‌పై హత్యాప్రయత్న నేరానికి 5 గురి అరెస్టు

శ్రీనగర్, మే 18

కాశ్మీర్ ముఖ్యమంత్రిపై హత్యా ప్రయత్న నేరానికి పదిహేను మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

పాకిస్తానీ ఏజంట్ల కొరకు కాశ్మీర్ లోయలో గాలిస్తున్నారు

వరంగల్ నుండి నూతనమాసపత్రిక "అరుణ జ్యోతి"

హైదరాబాద్, మే 18

సాంఘిక, సాహిత్య పత్రికలకు ప్రాముఖ్యం ఇచ్చే ఉద్దేశముతో వరంగల్ నుండి ఈనెలాఖరున శ్రీ జి. ఎ రామయ్య సంపాదకత్వములో "అరుణ జ్యోతి" అనే నూతన మాసపత్రిక వెలువడనున్నది.

రేపే సా॥ 2-30 కు విడుదల

బాబుమూవీస్: మంచిమనసులు

దర్శకత్వం: ఆదుర్తి సంగీతం: కె. వి. మహాదేవన్

తా॥ బాలేశ్వరరావు సావిత్రి, జానకి, వాణిశ్రీ, వాణిశ్రీ, చంద్రకళ, శాంతి, గుమ్మడి.

దీపక్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:

రామకృష్ణ ఎస్. ఎ టి. వారి:

శ్రీకృష్ణ పాండవీయం

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్. టి. రామారావు

శీష్ మహల్ - అమీర్‌పేట

రోజూ 2 ఆటలు: 6.00, 9.30.

-యన్. ఎస్. ఎ. పి. రిలీజ్.

నేడే చూడండి: నేడే చూడండి:

ఆర్. కె. ఎఫ్. వారి

* వనసుందరి *

రీగల్ కైరతాబాద్ రహత్ ముషీరాబాద్

రోజూ 2 ఆటలు: 6.30, 9.30

—ఉషా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు విజయచిత్ర పిక్చర్స్ వారి

నవరాత్రి

నిర్మాత: మిసమ్మాదేవి, నిర్మాత: ఎడిటర్ రామారావు

బసంత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు. 3.30, 6.00, 9.30

నూతన వసంత్ వరంగల్ విక్టర్ టాకీస్ విజయనగరం

విజయవంతమైన 6 వ సంయుక్త వారం



రేఖాఫిమురళీ ఆర్ట్స్

సద్యస్సంభం

పాట్టబ్లీడరు

దర్శకత్వం: K. హేమాంబరధర రావు... నిర్మాత: B. పురుషోత్తం

ప్రభాత్ - హైదరాబాద్ రాజేశ్వరి - సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు 3.30, 6.00 9.30

అణ్వస్త్రపరీక్షలవలన అధిక మవుతున్న రేడియో తాపం

జీవశాస్త్రవేత్త డా. స్వామినాథన్ ఆందోళన

న్యూఢిల్లీ, మే 18

(యు పి.యస్) రోజురోజుకు అధికమవుతున్న రైతాంగ అణు విద్యుత్ పరిశోధనాలు, హైడ్రోజన్ బాంబు పరీక్షలు జరిపించిన మూలంగా, పుట్టబోయే తరానికి కూడా కీడుచేస్తాయని, భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థలో ప్రముఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంతర్జాతీయ జీవశాస్త్రవేత్త డా- స్వామినాథన్ యు. పి. యస్- విశేషరీతి ప్రకటిస్తూ ఆందోళన వ్యక్తపరచారు.

భూమిమీద జీవకోటి మనుగడకు ఆత్మల్పకాల కీలక రేడియో తాపం అవసరమని, రేడియో ధార్మికత అధిక మవటంవలన ప్రాణికోటి జీవనగతిలో అపాయకరమైన మార్పులే సంభవిస్తాయని శ్రీ స్వామినాథన్ తెలిపారు.

చంచల్‌గూడ హత్య కేసులో నిందితులకు రెండేళ్ల చొప్పున శిక్ష

హైదరాబాద్, మే 18

